విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

'బాబుతో నేను' బోర్డుపై సంతకాలు సేకరణ

విశాలాంధ్ర-కంభం : తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇంఛార్జి ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశానుసారం 'బాబుతో నేను' కార్యక్రమం సంతకాల సేకరణ చేపట్టిన కంభం మండలం టీడీపీ నాయకులు. మండల పార్టీ అధ్యక్షులు తోట.వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం చేస్తామని తండ్రి పేరు చెప్పుకొని అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి ప్రజా వ్యతిరేక కార్యక్రమాలతో అరాచక పాలన చేస్తూ ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకుల పై అక్రమ కేసులు పెడుతూ అరాచక పాలన చేస్తున్న జగన్ మోసపు రెడ్డికి రాబోవు ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారు అని తెలిపారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

సర్పంచి ఖాదర్‌బి బుజ్జి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : బాల్య వివాహాలు చేసుకోవడం చట్టరీత్యా నేరమని కోవిలంపాడు సర్పంచి షేక్ ఖాదర్‌బి బుజ్జి అన్నారు. గురువారం మండలంలోని శీలంవారిపల్లి ప్లస్-2 కళాశాలలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచి మాట్లాడుతూ ఆడపిల్లలు 18 సంవత్సరాలు, మగ పిల్లలు 21 సంవత్సరాలు నిండిన తరువాతనే వివాహాలు చేసుకోవాలని అన్నారు. తల్లిదండ్రులు కూడా ఇలాంటి వివాహాలను ప్రోత్సహించాలని ఆయన కోరారు. తల్లిదండ్రులు అవగాహన లోపం కారణంగా 18 సంవత్సరాల లోపు అమ్మాయిలకు వివాహాలు చేయడం వలన అతి చిన్న వయసులోనే అనారోగ్యానికి గురై అదే విధంగా భార్యాభర్తలకు అవగాహన లేకపోవడంతో కోర్టులు చుట్టు విడాకులు చేసుకొని కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని అన్నారు.

నవోదయ విద్యాలయానికి శాశ్వత నీటి వసతి మంజూరు

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి చొరవతో ఒంగోలు పట్టణంలో నున్న జవహర్ నవోదయ విద్యాలయానికి శాశ్విత మంచినీటి వసతి ఏర్పాటుకు రూ.79 లక్షలు నవోదయ కమీషనరు మంజూరు చేసినారు.ఒంగోలులోని జవహర్ నవోదయ విద్యాలయ విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది మంచినీటికి ఎన్నో సంవత్సరాలనుండి పలు ఇబ్బందులు పడుచున్నారని, కనుక దానికి ఒక శాశ్విత పరిష్కారం చూపవలసినదిగా సదరు విద్యాలయ ప్రిన్సిపాల్ కోరిన కోరికపై ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి జిల్లా కలెక్టరుని,ఒంగోలు మునిసిపల్ కార్పోరేషన్ అధికారులను సంప్రదించి ఒంగోలులోని సమ్మర్ స్టోరేజి చెరువు వద్ద బోరు భావి, పంపు సెట్ షెడ్డు, చెరువు నుండి విద్యాలయం వరకు పైప్ లైన్ ఏర్పాటు చేయుటకు రూ. 79.00 లక్షలతో ఎస్టిమేట్లు తయారు చేయించినారు. తదుపరి డిల్లీ లోని కేంద్ర విద్యా మంత్రిత్వశాఖవారి నవోదయ విద్యాలయ సమితి కమీషనరుని సంప్రతించి సదరు మొత్తాన్ని మంజూరుచేసి సదరు విద్యాలయానికి శాశ్విత మంచినీటి వసతి ఏర్పాటు చేయవలసినదిగా కోరారు. దానిపై నవోదయ విద్యాలయ సమితి కమీషనరు రూ. 79.00 లక్షలు మంజూరు చేస్తూ లిఖిత పూర్వక ఉత్తరువులు నిన్న పంపినారు.ఈ నిధులతో సదరు పనిని వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తిచేసి ఒంగోలు నవోదయ విద్యాలయానికి శాశ్విత మంచినీటి వసతి కల్పించడం జరుగుతుందని ఎంపి తెలియజేశారు.

ముహమ్మద్ ప్రవక్త జీవితం ఆదర్శనీయం

విశాలాంధ్ర-ఒంగోలు : మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవం సందర్భంగా స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మహబూబాద్ ఆధ్వర్యంలో ఒంగోలు భాగ్యనగర్ లోని బదిరీల పాఠశాల నందు విద్యార్థులకు పండ్లు కాయలు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షేక్ మహబూబ్ మాట్లాడుతూ ప్రవక్త జీవితం మానవాళికి ప్రేమ సోదర భావం ధర్మంపై స్ఫూర్తి కలిగిస్తుంది తోటి వారికి విశ్వాసం, నమ్మకం, సంరక్షణ, కరుణతో సేవ చేసినప్పుడే ప్రవక్త లక్ష్యం నెరవేరుతుంది. ఈ పర్వదినం ప్రతి ఒక్కరిలో శాంతి, సౌహార్థాలను తీసుకు రావాలని మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని సన్మార్గంలో నడుస్తూ ఆయన బోధనలను సార్థకం చేయాలి తెలిపారు. ఈ సేవ కార్యక్రమంలో ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు డాక్టర్ మొగిలి దేవా ప్రసాద్ మాజీ కౌన్సిలర్ తన్నీరు సురేష్ జడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తిరునాళ్ల మహోత్సవంలో ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని దంతెరపల్లె గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి, పోలేరమ్మ గ్రామ దేవతల ప్రతిష్ట అనంతరం 40 రోజుల తిరుణాళ్ళ సందర్భంగా నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి గురువారం ముఖ్య అతిథిగా పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు, తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు ముత్తుములకు మేళాతాళాలతో ఘన స్వాగతం పలికారు. మండల జడ్పిటిసి సభ్యులు బుడత మధుసూదన్ యాదవ్, మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి బైలడుగు బాలయ్య యాదవ్, మండల ఉపాధ్యక్షులు షేక్ షేక్షావలి, కుసుమాల మహానంది యాదవ్,మాజీ ఎంపీటీసీ ఆవుల రాజయ్య, ముత్యాలపాటి చెన్నరాయుడు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో యువతి ఆత్మహత్య

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి నార్లపాటి వీధిలోని అనారోగ్యంతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గురువారం జరిగింది. వివరాల్లోకెళ్తే మునగ శ్రీనివాసులు కుమార్తె మునగ అక్షిత (30) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఉరి వేసు కున్నట్లు బంధువులు తెలిపిన సమాచారం. విషయం తెలిసిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

సమాజంలోని అసమానతలపై రచనలతో జాషువా పోరాటం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : తన రచనల ద్వారా సమాజంలోని అసమానతలను రూపుమాపడానికి కృషి చేసిన మహాకవి గుర్రం జాషువా అని జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు అన్నారు. గుర్రం జాషువా 128వ జయంతిని పురస్కరించుకొని గురువారం కలెక్టర్ కార్యాలయంలోని ఆయన విగ్రహం ఉన్న ప్రాంగణంలో జాషువా చిత్రపటానికి ఒంగోలు నగరపాలక సంస్థ మేయర్ శ్రీమతి గంగాధ సుజాత, మున్సిపల్ కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావుతో కలిసి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ మరియు గుర్రం జాషువా సాహిత్య సాంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వాటి సమాజంలోని అసమానతలు, అస్పృశ్యతలపై తమ రచనల ద్వారా జాషువా చైతన్యం తీసుకొని వచ్చారని కొనియాడారు. గబ్బిలం, ఫిరదౌసి వంటి ఎన్నో రచనల ద్వారా ప్రజల ఆలోచనలలో జాషువా మార్పు తీసుకువచ్చారన్నారు. మేయర్ మాట్లాడుతూ సమాజంలోని అసమానతలపై అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు జాషువా రచనల స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పధకాలు ప్రవేశ పెట్టారని అన్నారు. బలహీన వర్గాల ప్రజలు రాజకీయంగానూ ముందడుగు వేసేలా ముఖ్యమంత్రి పెద్ద సంఖ్యలో పదవులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న జాషువా విగ్రహ ఏర్పాటు పనులు వేగంగా జరుగు తున్నాయన్నారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ కలెక్టరేట్లో జాషువా విగ్రహం ఏర్పాటు కోసం మొత్తం రూ.16.75 లక్షలు అవుతుండగా వాటిలో రూ. 5 లక్షలను - మున్సిపల్ కార్పొరేషన్ నుంచి కేటాయించి నట్లు చెప్పారు. జాషువా సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షులు ఉసురు పాటి బ్రహ్మయ్య మాట్లాడుతూ జాషువా జయంతిని ప్రభుత్వ కార్యక్రమంగా జరపాలని ఉత్తర్వులు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టరేట్లో జాషువా - కాంస్య విగ్రహ ఏర్పాటు, గార్డెనింగ్ పనులు నవంబర్ నాటికి పూర్తి చేసి జిల్లా కలెక్టర్.. పంత్రులు, ఇతర ప్రజాప్రతినిధుల సమక్షంలో విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలను భారీ స్థాయిలో నిర్వహిస్తామని ఆయన చెప్పారు. అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉదయశ్రీ, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, కవులు, దళిత ప్రజాసంఘాల నాయకులు పాటిబండ్ల ఆనందరావు, కత్తి కళ్యాణ్, అంగలకుర్తి ప్రసాద్, రావిమాతల కోటి, ఎండ్లూరి రవి కుమార్, ఎబ్రా శాస్త్రి, ముప్పవరపు గోపి, జి వెంకటేశ్వర్లు, కొమ్మూరి గరటయ్య, పానుగంటి షాలేమ్‌రాజు పాల్గొన్నారు.

మంత్రి చొరవతో బోరు ఏర్పాటు

విశాలాంధ్ర-పెద్దారవీడు : రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ చొరవతో స్థానిక రామయ పాలెం బిసి రజిక వార్డులో మంచినీటి బోరు ఏర్పాటు చేశారు. బిసి కాలనీలో మంచినీటి సమస్య ఎక్కువగా ఉందన్ని స్థానికులు, గ్రామ సర్పంచి పొందుగుల వెంకటరెడ్డి మంత్రి సురేష్ దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి తన సొంత నిధులతో బోరు వేయిస్తానని చెప్పడంతో బోరువేసి గురువారం మోటార్ బిగించి ప్రజలకు నీరు అందించారు. సమస్యను పరిస్కరించిన మంత్రి సురేష్‌కు సర్పంచి కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎస్పీ మల్లికగర్గ్

విశాలాంధ్ర-ఒంగోలు : క్రెడిట్ కార్డుపై చార్జెస్ పడతాయని లేదా బ్లాక్ అవుతుందని చెప్తూ వచ్చే ఫోన్ కాల్స్, లింక్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ మల్లికగర్గ్ సూచించారు. ఇటీవల ఐసిఐసిఐ క్రెడిట్ కార్డు కల్గి ఉన్న మద్దిపాడు మండలంకు చెందిన ఒక వ్యక్తికి సైబర్ నేరగాళ్లు ఒక నెంబర్ నుండి ఫోన్ చేసి మీ ఐసిఐసిఐ క్రెడిట్ కార్డు చార్జెస్ పడతాయని, ఆ చార్జెస్ పడకుండా ఉండుటకు అతని వాట్సప్ నెంబర్‌కు "ఐసిఐసిఐ బ్యాంక్ క్రెడిట్ కార్డు. ఏపీకే" యాప్ పంపించి అది అతని ఫోన్లో డౌన్లోడ్ చేయించి అతని ఫోన్ హ్యాక్ చేసి, అతని కార్డు డీటెయిల్స్‌ను నమోదు చేయాలని చెప్పి ఆ డీటెయిల్స్‌ను నమోదు చేసిన వెంటనే అతని క్రెడిట్ కార్డు నుండి రూ.98,000 కట్ అయ్యి మోసపోయాడని జిల్లా ఎస్పీ మల్లికగర్గ్ తెలియజేసారు. ఏదైనా యూపీఐ యాప్, క్రెడిట్/డెబిట్ కార్డు లేదా ఇతర పేమెంట్స్‌కు సంబంధించిన యాప్స్‌ను గూగుల్ ప్లే స్టోర్/యాపిల్ స్టోర్ నుంచి అధీకృత వెబ్సైట్లలో మాత్రమే డౌన్‌లోడ్ చేసుకోవాలని, గుర్తు తెలియని వారి నుంచి వెరిఫైకాని లింకులపై క్లిక్ చెయ్యడం ద్వారా ఆండ్రాయిడ్ అప్లికేషన్ ప్యాకేజీ ఫైల్స్ డౌన్‌లోడ్ చేసుకోవద్దని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు. మీ కేవైసీ వంటివి అప్‌డేట్ చేయడానికి ఎలాంటి థర్డ్ పార్టీ యాప్ చేసుకోవద్దన్నారు. బ్యాంకులు/ఫైనాన్సియల్/టెలికం సంస్థలు అలాంటి థర్డ్ పార్టీ యాప్ డౌన్‌లోడ్ చేసుకోమని ఎన్నడూ అడగవనే విషయాన్నీ గ్రహించండి. ఎవరైనా వినియోగదారులను కాల్ సెంటర్ వారు బ్యాంకు అకౌంట్ వివరాలు, లాగిన్ ఐడీలు, పాస్‌వర్డ్ లు, పిన్, ఓటీపీలు అడిగితే ఎట్టి పరిస్థితిలోనూ చెప్పరాదు, ఏ బ్యాంకులు/సంస్థలు ఎప్పుడూ ఆ వివరాలను అడగవు.ఎవరైనా ఈ తరహా సైబర్ నేరంకు గురైతే వెంటనే సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కు కాల్ చెయ్యండి లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో ఫిర్యాదు చెయ్యాలని ఎస్పీ ప్రజలకు సూచించారు.

గుండ్లకమ్మ ప్రాజెక్టు పనులు పూర్తిచేయాలి

విశాలాంధ్ర నాగులుప్పలపాడు : గుండ్లకమ్మ ప్రాజెక్టు పెండింగ్ పనులను తక్షణమే పూర్తి చేసి ఆయకట్టు రైతులందరికీ సాగునీరు అందించాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి ప్రసాద్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జములయ్య డిమాండ్ చేశారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు కాలువల పెండింగ్ పనులను పూర్తిచేయాలని డిమాండ్ చేస్తూ గుండ్లకమ్మ ఆయకట్టు రైతు సంఘం ఆధ్వర్యంలో అక్టోబర్ ఐదు నుండి తొమ్మిదవ తేదీ వరకు చేపట్టనున్న పాదయాత్ర ధర్నా కరపత్రాలను గురువారం ఉప్పు గుండూరులో కేవీ ప్రసాద్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ గుణకం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయి 14 ఏళ్లు గడుస్తున్నప్పటికీ సాగు తాగునీరు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ప్రాజెక్ట్ నిర్వహణ లోపం కారణంగా మూడో నెంబర్ గేటు కొట్టుకుపోయిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసి గేట్లు మరమ్మతులు చేయని కారణంగా రెండు టీఎంసీల నీరు సముద్రం పాలయిందన్నారు. తద్వారా సాగు తాగునీటికి తీవ్ర ఎద్దడి ఏర్పడి ఆయకట్టు ప్రాంతంలోని రైతులు ప్రజలు తీవ్ర నష్టాలకు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు వాటితో పాటు గుండ్లకమ్మ కాలువలు జమ్ముతో నిండి చివరి ఆయిక రైతులకు నీరందని పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని నిరసిస్తూ ప్రాజెక్టు పెండింగ్ పండ్లు వెంటనే పూర్తి చేయాలని కోరుతూ అక్టోబర్ ఐదు నుండి తొమ్మిదవ తేదీ వరకు గుండ్లకమ్మ ప్రాజెక్టు నుండి పాదయాత్ర తో పాటు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. గుండ్లకమ్మ ఆయకట్టు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమారెడ్డి జిల్లా నాయకులు కే వీరారెడ్డి టీవీ శేషయ్య పోకూరు వెంకటేశ్వర్లు, కనగాల శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే ఆర్థిక చేయూత

విశాలాంధ్ర - నాగులుప్పలపాడు : మండల కేంద్రమైన నాగులుప్పల పాడు బస్టాండ్ కూడాల్లో నిర్మిస్తున్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే దారా సాంబయ్య నాగులుప్పలపాడులో విగ్రహ నిర్మాణ కమిటీకి గురువారం రూ.20,000 అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలు, గ్రంథాలయాలు సాహిత్యాన్ని ప్రజల్లోకి విరివిగా తీసుకు పోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంబేద్కర్ ఆశించిన స్వేచ్ఛ సమానత్వం సౌభ్రతత్వం ద్వారా సమసమాజ స్థాపన జరిగినప్పుడే విగ్రహ నిర్మాణాలకు ఓ అర్థం ఉంటుందన్నారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించేందుకు ముందుకు వచ్చిన విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో విగ్రహ నిర్మాణ కమిటీ గౌరవాధ్యక్షులు పాలడుగు విజయేంద్ర బహుజన్ ప్రధాన కార్యదర్శులు గుంపుల సుబ్బారావు దోనేపూడి రవీంద్రబాబు ఉపాధ్యక్షులు కొట్టే ప్రతాప్ ట్రెజరర్ పీకా రమేష్ మాజీ సర్పంచ్ దోనేపూడి సుబ్బారాయుడు కొట్టే ప్రతాప్ రేఖ రమేష్ గుంపుల సుబ్బయ్య ఆడే శ్రీనివాసరావు దోనేపూడి వాసు పాల్గొన్నారు.

మండలంలో మోస్తరు వర్షం

కంది, మిరప, పొగాకు పంటలకు ఊపిరి పోసిందంటున్న రైతులు

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలో గురువారం మధ్యాహ్నం ఓ మోస్తరు వర్షం కురిసింది. దీంతో ఇటీవల రైతన్నలు వేసిన కంది మిరప పొగాకు పంటలకు వర్షం రాకతో ఊపిరి పోసినట్లేనని రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం ఆరంభం అయినప్పటికీ మెరుగైన వర్షాలు లేక రైతన్నలు అల్లాడుతున్నారు. 15 రోజుల క్రితం కురిసిన వర్షానికి మండలంలో రైతుసోదరులు కంది మిరప మరికొన్నిచోట్ల పొగాకు పంటలను సాగు చేశారు. అనూహ్యంగా వర్షం జాడ లేకపోవడంతో మిరప పంటకు బోర్ల ద్వారా అరకురగా నీరును పెడుతూ మొక్కలను బతికిస్తున్నారు. వర్షాలు లేకపోవడం సాగుచేసిన పంటలు ఎండిపోతుండడంతో లక్షల్లో పెట్టుబడులు పెట్టి మొక్క దశలోనే వర్షాలు లేక పంటలు ఎండిపోతుండడం చూసి రైతులు దిగాలు పడుతున్న తరుణంలో గురువారం మధ్యాహ్నం మండలంలోని కొన్ని గ్రామాల్లో సుమారు 45 నిమిషాల పాటు వర్షం కురవడంతో రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ట్రాక్టర్‌ను ఢీకొన్న కారు

ఐదురికి గాయాలు

విశాలాంధ్ర-సింగరాయకొండ : ట్రాక్టర్‌ను ఢీకొన్న కారు ఐదుగురు గాయాలైన సంఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకెలితె ఒంగోలు నుండి కావలి వైపు వెలుతున్న ట్రాక్టర్‌ను వైజాగ్ నుండి చిత్తూరు వెళ్తు వెనకాల వస్తున్న కారు సింగరాయకొండ బైపాస్‌లోని ఎమర్జెన్సీల్యాండింగ్ సమీపంలోని పోలేరమ్మ గుడి సమీపంలో ట్రాక్టర్ కారు ఢీకొన్న సంఘటనలో ఐదురికి తీవ్రగాయాలయ్యాయి. వారిలో ఇద్దరికీ తీవ్రంగా రక్తస్రావం అయింది. జీవన్ కుమార్ సుకన్య వెంకటేష్ మల్లికార్జున నీరజ జీవన్ కుమార్ మీరందరిని హైవే అంబులెన్స్ ద్వారా ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న సింగరాయకొండ ఎస్సై శ్రీరామ్ స్థలానికి చేరుకొని పరిశీలించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా పునరుద్దరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు ఖోఖో బాలబాలికల జట్ల ఎంపిక

విశాలాంధ్ర-కనిగిరి : ఉమ్మడి ప్రకాశం జిల్లా ఖోఖో జూనియర్ బాల,బాలికల జట్ల ఎంపిక శుక్రవారం జరుగుతుందని ప్రకాశం జిల్లా ఖోఖో సంఘం అధ్యక్ష కార్యదర్శులు కే భాస్కరరావు, భవనం కాశీ విశ్వనాథ్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలుర జట్టు జే పంగులూరులోని ఎమ్మెస్సార్ అండ్ బిఎన్ఎం జూనియర్ కళాశాలలో జరుగుతుందని, బాలికల జట్టు కనిగిరి మండలం కంచర్ల వారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతుందని తెలిపారు. ఎంపికైన బాల బాలికల జట్లు అక్టోబర్ 20 నుంచి 22 వరకు చిత్తూరు జిల్లా యాదమరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగే రాష్ట్రస్థాయిలో పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. వివరాల కోసం 9848219080 చరవాణి నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

గుర్రం జాషువాకు నివాళి

విశాలాంధ్ర-ఒంగోలు : గుర్రం జాషువా జయంతి సందర్భంగా ఒంగోలులోని కలెక్టరేట్ ఆఫీస్‌లో ఉన్న గుర్రం జాషువా విగ్రహానికి మాదిగ జనసేవ సమితి ప్రకాశం జిల్లా వారి ఆధ్వర్యంలో పూలమాల అలంకరించి నివాళి అర్పించటం జరిగింది ఈ కార్యక్రమంలో సమితి జిల్లా అధ్యక్షులు గంగవరపు విజయభాస్కర్, సమితి ట్రెజరర్ జోషి హేమంత్, జయరావు, తమ్మలూరి కిశోర్ పాల్గొన్నారు.

అంతిమ విజయం ధర్మానిదే

విశాలాంధ్ర-కనిగిరి : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడును అక్రమంగా అన్యాయంగా అరెస్టు చేయటం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తగదని కనిగిరి నియోజకవర్గం క్లస్టర్ ఇంచార్జ్ దొడ్డ వెంకటసుబ్బారెడ్డి అన్నారు. గురువారం చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసును వ్యతిరేకిస్తూ కనిగిరిలో స్థానిక అమరావతి గ్రౌండ్స్ లో చేపడుతున్న రిలే నిరాహార దీక్ష 16వ రోజుకు చేరుకుంది. ఆయన మాట్లాడుతూ ఓటమి భయంతోనే జగన్ ఈ అక్రమ అరెస్టు చేయించాడని ఆరోపించారు. జగన్ అధికారం చేపట్టినప్పటి నుంచి ఎన్నడూ లేనివిధంగా కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఎన్ని అక్రమ కేసులు పెట్టి ఎంతమందిని అరెస్టు చేసినా టీడీపీ సైన్యం ఆదరదు...బెదరదు అని తెలిపారు. హనుమంతునిపాడు మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ దీక్షలో మండల కన్వీనర్ పిచ్చాల శ్రీనివాసులురెడ్డి, కనిగిరి మండల పార్టీ అధ్యక్షుడు నంబుల వెంకటేశ్వర్లు, కనిగిరి మండల టీడీపీ నాయకులు సనమూరి సింగన్న, బాలు కోటేశ్వరరావు, గారపటి రమణయ్య, ఎండ్లూరి నాగేశ్వరరావు, సంగన గోపాల్, గోరిగే శ్రీను, హనుమంతుని పాడు మండల టీడీపీ నాయకులు గాయం తిరుపతిరెడ్డి, కందుల సుబ్బారెడ్డి, గాయం రామిరెడ్డి, చవలి వెంకటేశ్వర్లు, మాసి పోగు జక్రయ్య, గురు ప్రసాద్, చీకటి వెంకట సుబ్బయ్య, వెలిగండ్ల మండల టీడీపీ నాయకులు ముక్కు వెంకటేశ్వరరెడ్డి, గోన ప్రతాప్, గోన బర్నబసు, బెంజిమాన్, గుంటక నరసింహారెడ్డి, సుబ్బారెడ్డి, గోన చక్రి, గంజి రామ సుబ్బారెడ్డి, సానికొమ్ము రామచంద్రారెడ్డి, పునుగోటి రౌతమ్మ, టౌన్ టీడీపీ నాయకులు అచ్చాల రవి, మూలే బ్రహ్మారెడ్డి, వుండేల శ్రీనివాసులురెడ్డి, షరీఫ్, కృష్ణా రెడ్డి అశోక్ రెడ్డి, శ్రీనివాసులురెడ్డి పామూరు మండల టీడీపీ నాయకులు దారపనేని రామారావు, తతపూడి జాన్, దారపనేని మాల్యాద్రి, పీసీ పల్లి టీడీపీ నాయకులు పల్లా మల్లికార్జున(సర్పంచ్) వెన్నపూస శేషారెడ్డి, ముప్పురి పెద బ్రహ్మయ్య, చాగంరెడ్డి మలకొండరెడ్డి, చీమలదీన్నె మాలకొండయ్య, ముప్పురి ప్రసన్న, మరేళ్ల కొండయ్య పాల్గొన్నారు.

శ్రీ హర్షిణి విద్యార్థికి గోల్డ్ మెడల్

విశాలాంధ్ర-ఒంగోలు : సింగరాయకొండలో జరిగినటువంటి ఎస్‌జిఎఫ్ఐ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు మరియు రాష్ట్రస్థాయి పోటీల ఎంపిక యందు శ్రీ హర్షిణి కళాశాల విద్యార్థి ఎల్ రిషీదీప్ అండర్17 బాయ్స్ విభాగంలో హామర్ త్రో నందు సత్తా చాటి ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ఐ అథ్లెటిక్ పోటీలకు ఎంపిక అయ్యాడు. కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో మద్దిపాడు మండలం ఎమ్మార్వో రజిని మేడం విద్యార్థికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్ అభినందనలు తెలిపారు.

సమతా మమతల మానవతాది జాషువా

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలో నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం కార్యాలయంలో నవయుగకవిచక్రవర్తి గుర్రం జాషువా 128 వ జయంతి కార్యక్రమాన్ని నరసం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జరిగిన సభకు నరసం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ మున్నంగి రాజకుమారి అధ్యక్షత వహించగా సంస్థ గౌరవాధ్యక్షురాలు తేళ్ల అరుణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమతా,మమతల,మానవతా వాది అయిన జాషువా ఆధునికాంధ్ర సాహిత్య రంగంలో తొలితరం కవుల్లో అగ్రగణ్యులని, రాపిడ్డ జీవితం ఆయనదని ,అలాంటి సమయంలో సమ సమాజం కోసం నిరంతరం కృషి చేసిన మహనీయమూర్తియని, ఆంధ్ర సాహితీ ప్రియుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. తదనంతరం ప్రముఖ సాహితీవేత్త, కళామిత్రమండలి(తెలుగు లోగిలి)సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ నూనె అంకమ్మరావు మాట్లాడుతూ అంట రానితనంతో అవమానాలను, ఆత్మ క్షోభలను ఎదుర్కొన్న జాషువా హృదయం సంఘసంస్కరణ దృక్పథాన్ని కోరుకున్నదని, సాంఘిక విప్లవం రావాలన్నారు. ఆతర్వాత శ్రీకృష్ణ దేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షుడు కుర్రా ప్రసాద్ బాబు ప్రసంగిస్తూ జాషువా కవిగా రాణిస్తూనే అనేక విశిష్టమైన రచనలు చేశారని, ఎన్నో బిరుదులను, సన్మానాలను, పదవు లను అందుకున్నాడని, శాసనమండలి సభ్యులుగా విశిష్ట గౌరవాన్ని పొందారని పేర్కొన్నారు. ఇంకా ఈకార్యక్రమంలో యు.వి.రత్నం, అంగలకుర్తి ప్రసాద్, ధేనువకొండ సుబ్బారావు, కత్తి కృపావరం, బీరం అరుణ, సుశీల పాల్గొన్నారు.

ఆశ్రమానికి రూ.50వేల చెక్కును అందజేసిన రుద్రవేద పీఠం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ఓం నమశ్శివాయ శ్రీ రుద్రవేద పీఠం ఆధ్వర్యంలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆశ్రమంకు 50 వేల రూపాయలు చెక్కును అన్నదాన కార్యక్రమానికి శ్రీ రుద్రవేద పీఠం ట్రస్ట్ ట్రస్టు వారు గురువారం చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరు ఎరిక్షన్ బాబు చేతుల మీదుగా 50 వేల రూపాయలు చెక్కును అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఎలకపాటి చెంచయ్య, బట్టు సుధాకర్‌రెడ్డి, కొప్పుల సుబ్బారెడ్డి,ఎస్ శ్రీనివాసరావు, కొండయ్య,తదితరులు పాల్గొన్నారు.

30న ఒంగోలులో ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా

విశాలాంధ్ర-సీఎస్‌పురం : పాఠశాల విద్యారంగానికి గొడ్డలిపెట్టుగా ఉన్న జీవో 117 రద్దు చేయాలని, ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ఎదుట ఈ నెల 30వ తేదీ నిర్వహించే ధర్నాలో ఉపాధ్యాయులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని ఏపీటీఎఫ్ సిఎస్‌పురం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాసులు జె ఎస్ ఆనంద్ బాబు జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. సిపియస్, జీ పీ యస్ విధానాలను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఉపాధ్యాయ ఉద్యోగులకు జూలై 2023 నుండి ఐఆర్ ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని, పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల అరియర్స్ సరెండర్ లీవ్ నగదు వెంటనే చెల్లించాలని, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి తన వైఖరిని మార్చుకోవాలని, తక్షణం 117 జీవోను రద్దు చేయాలని, కేజీబీవీ ఉపాధ్యాయినులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని, సంఖ్యతో సంబంధం లేకుండా అన్ని ఉన్నత పాఠశాలలకు హెడ్మాస్టర్ పోస్టులు మంజూరు చేయాలనే మొదలగు డిమాండ్ల సాధన కోసం జరిగే ధర్నాలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు ఒక ప్రకటనలో కోరారు.

ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల జీవితాల్లో చీకటి రోజు : ఏపీటీఎఫ్

విశాలాంధ్ర-సీఎస్‌పురం : శాసనసభలో ప్రభుత్వం జిపిఎస్ విధానాన్ని అమలు చేస్తూ పెట్టిన బిల్లు ఆమోదం పొందడం ద్వారా సెప్టెంబర్ 27 ఒక చీకటి రోజుగా మిగిలిపోతుందని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ సీయస్ పురం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాసులు, జె యస్ ఆనంద్ బాబు, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ ఒక ప్రకటనలో తెలిపారు. 1961 వరకు ఉపాధ్యాయులకు పెన్షన్ లేదని, ఆనాటి ఉపాధ్యాయ లోకం ప్రభుత్వంపై పోరాడి లాఠీ దెబ్బలు తిని, ఉద్యోగాలు కోల్పోయి చేసిన పోరాటం, త్యాగాల ఫలితంగా ఉపాధ్యాయులకు పెన్షన్ లభించిందని వారు గత చరిత్రను గుర్తు చేశారు. 62 సంవత్సరాల తరువాత తిరిగి పెన్షన్ రద్దు చేస్తూ ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఉపాధ్యాయ ఉద్యోగ వర్గానికి చేసిన నమ్మకద్రోహం అని వారు తెలిపారు. దేశంలో అనేక రాష్ట్రాలు పాత పెన్షన్ వైపు మల్లుతుంటే ఈ ప్రభుత్వం హామీ ఇచ్చి కూడా మొండిగా జిపిఎస్ అనే నయ వంచక పెన్షన్ విధానాన్ని ఉద్యోగులపై రుద్దుతుందని, ఈ ద్రోహానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని, గత తరం చేసిన త్యాగాలను మళ్లీ ఈతరం ఆదర్శంగా తీసుకొని పోరాడే చైతన్యాన్ని ప్రదర్శించాలని అందుకు ఏపీటీఎఫ్ సిద్ధంగా ఉందని వారు తెలిపారు.

వినాయక లడ్డూ రూ.లక్షన్నర

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని పసుపు గళ్ళు గ్రామంలో వైయస్సార్ సిపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద 15 కేజీల లడ్డుకు వేలం నిర్వహించగా ఒక లక్ష యాభై వేల రూపాయలకు అదే గ్రామానికి చెందిన పిక్కిలి ఆదిలక్ష్మి వేలం పాట పాడి పాట దక్కించుకున్నారు. వినాయక విగ్రహం వద్ద 20 రూపాయల నోట్ల దండకు వేలంపాట నిర్వహించగా అదే గ్రామానికి చెందిన పాలం.బాలకృష్ణారెడ్డి 17వేల రూపాయలకు పాట దక్కించుకున్నాడు. వినాయకుని వద్ద ఉన్న పది రూపాయల నోట్ల దండకు వేలంపాట నిర్వహించగా ఇడమకంటి శ్రీనివాసరెడ్డి 12000 రూపాయలకు పాట పాడి పాట దక్కించుకున్నాడు. విగ్రహ కమిటీ సభ్యులైన మాజీ సర్పంచ్ చింతా శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ బిజ్జం జ్యోతి కృష్ణారెడ్డి, కైపు వెంకటేశ్వర రెడ్డి, కోటా బ్రహ్మారెడ్డి, ఏరువ నాగిరెడ్డి, చేతుల మీదుగా లడ్డు నోట్ల దండ కట్టలను పాట పాడిన వారికి అందజేశారు.

గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు వీరభద్రాచారి పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ప్రజాస్వామ్యం విజయవంతం కావాలంటే గ్రామ స్వరాజ్యం సాధించాలని కలలు కన్న మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించాలని సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి.వీర భద్రాచారి సర్పంచులకు పిలుపు నిచ్చారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పంచాయితీరాజ్ వ్యవస్థ బలోపేతం ద్వారానే గ్రామ స్వరాజ్యం సిద్ధిస్తుందన్నారు. అక్టోబర్ రెండవ తేదీన గ్రామాలలో ఉన్న గాంధీజీ విగ్రహాలను పరిశీలించి అవసరమైతే మరమ్మతులు నిర్వహించాలన్నారు.

సాగనిస్తే పాదయాత్ర-లేకుంటే దండయాత్ర

టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి

విశాలాంధ్ర-గిద్దలూరు : రాష్ట్రంలో ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నించే ప్రతిపక్ష నాయకుల పై అక్రమ కేసులు పెట్టి ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్న వైసీపీ పాలకులకు నూకలు చెల్లాయని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి జగన్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. టీడీపీ అధినేత అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ టిడిపి నాయకులు, కార్యకర్తలు గురువారం కళ్ళకు గంతలు కట్టుకొని,చేతికి సంకెళ్ళు వేసుకొని గిద్దలూరులో 16వ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగించారు. నిరాహార దీక్షలో పాల్గొన్న వారికి సంఘీభావంగా టీడీపీ ఇంచార్జ్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ యువగళం పాదయాత్రతో ప్రజల్లో తెలుగుదేశం పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే చంద్రబాబు ప్రజల నుండి దూరం చేసే కుట్రలో భాగంగానే అక్రమ కేసులలో ఇరికించారని,రాష్ట్రంలో యువగళం పాదయాత్ర రేపటి నుండి పునః ప్రారంభం అవుతుందని వైసీపీ ఎన్ని కుట్రలు పన్నినా పాదయాత్రను అడ్డుకోలేరని,సాగనిస్తే పాదయాత్ర లేకుంటే దండయాత్ర అని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్,మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, కొమరోలు మండల టిడిపి అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్,2వ వార్డు కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్,7వ వార్డు కౌన్సిలర్ భర్త బిల్లా రమేష్ యాదవ్,కొమ్మునూరు సర్పంచ్ కర్నాటి రామసుబ్బారెడ్డి,కుసుమాల మహానంది యాదవ్, పార్లమెంట్ నాయకులు షేక్ మహబూబ్ బాషా, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు షేక్ అహ్మద్ బాషా,షేక్ మదార్ వలి,ఎస్సి సెల్ అధ్యక్షులు గుర్రం దానియేలు, తెలుగుయువత పార్లమెంట్ కార్యదర్శి సుండీ వెంకట రమణ,ఉలాపు బాల చెన్నయ్య,మండ్ల శ్రీను,వేములపాటి చంటి,పిడతల రవి, చిలకల రమణ, వడ్లమాని సుబ్బారాయుడు,పిడతల రవి,దూదేకుల నాయబ్ ఖాజా,మండ్ల రంగనాయకులు, బత్తుల శ్రీను పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభవంతులపై వైసీపీ ప్రభుత్వం చిన్నచూపు

విశాలాంధ్ర-దర్శి : తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో విభిన్న ప్రతిభ వంతులకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమంలు చేయగా ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం విభిన్న ప్రతిభ వంతులపై చిన్న చూపు చూస్తూ ప్రభుత్వ పథకాలను రద్దు చేసిందని రాష్ట్ర విభిన్న ప్రతిభ వంతుల మాజీ చైర్మన్, ప్రతిభ వంతుల టిడిపి జాతీయ అధ్యక్షులు గోనుగుంట్ల కోటేశ్వరరావు అన్నారు. దర్శి పట్టణంలో తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో బాబుకు తోడుగా రిలే నిరాహార దీక్షలు 15వ రోజు నిర్వహించారు. దివ్యాం గులు దీక్షలో గురువారం కూర్చొన్నారు. కోటేశ్వరరావు మాట్లాడుతూ విభిన్న ప్రతిభ వంతులకు 500నుండి 3000 రూపాయలు పెంచిన ఘనత చంద్రబాబుదేనని అన్నారు. శారీరక వికలాంగుల కు విభిన్న ప్రతిభ వంతుల కార్పొరేషన్ నుండి 80వేల రూపాయలు విలువ చేసే వాహనలను రెండు వేల మందికి అందించింది టిడిపి యే అన్నారు. కాకినాడ, అనంతపురంలో అందుల కోసం వసతి గృహలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వైకాపా ప్రభుత్వం రద్దు చేసిన పథకాలు గురుంచి బ్రోచర్ ను విడుదల చేశారు. రాష్ట్ర అధ్యక్షులు సునీల్ కుమార్ పాల్గొని మాట్లాడారు.దర్శి ఈ కార్యక్రమంలో పట్టణం టిడిపి అధ్యక్షులు యాదగిరి వాసు, మండల పార్టీ అధ్యక్షులు చిట్టే వెంకటేశ్వర్లు, క్లస్టర్ ఇంచార్జ్ మధు, జూపల్లి కోటేశ్వరరావు, సంఘ తిరుపతిరావు, శోభారాణి, పార గాలయ్య, మారెళ్ళ వెంకటేశ్వర్లు, గుర్రం బాలకృష్ణ, కోటయ్య, సుబ్బారావు, వెలుగొండ రెడ్డి, కనకం సైదా, సందు వెంకట్రావు, పూసల ఓబయ్య పాల్గొన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా టీడీపీ శ్రేణుల దీక్షలు

మేము కూడా బాబు కోసం అంటూ సంతకాలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : టిడిపి జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మార్కాపురం టిడిపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు కొనకనమిట్ల మండల టిడిపి అధ్యక్షుడు మోరబోయిన బాబురావు సారథ్యంలో గురువారం పొదిలి టిడిపి కార్యాలయం వద్ద మండలంలోని గార్లదిన్నె నాగిరెడ్డిపల్లి రేగుమానుపల్లి వద్దిమడుగు తువ్వపాడు పంచాయతీల తెలుగుదేశం పార్టీ శ్రేణులు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు బాబురావు,మాజీ ఏఎంసి చైర్మన్ సప్పిడి రామలింగయ్య మాజీ అధ్యక్షుడు పరి కోటివెంకట రామిరెడ్డి నాయకులు జవ్వాజి భాషా పతి నాయుడు భీమాంజ నేయరెడ్డితాటిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి తిమోతి దేవి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి పొదిలి మండల టిడిపి అధ్యక్షుడు మీగడ ఓబుల్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు కుర్దుష్ నాయకులు కాటూరి చిన్నబాబు కాటూరి శ్రీను నరేష్ మౌలాలి వెంకట్రావు సురేష్ కాశిరావు రాంరెడ్డి కాటమరాజు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం ఉద్యోగస్తులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- కమిషనర్ రామకృష్ణయ్య

విశాలాంధ్ర-గిద్దలూరు : వార్డు సచివాలయంలో పనిచేసే ఉద్యోగస్తులు తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నగర పంచాయతీ కమిషనర్ వై.రామకృష్ణయ్య అన్నారు. బందెల దొడ్డి బజార్,క్లబ్ రోడ్డు సచి వాలయాలలో విధులు నిర్వహిస్తున్న సచివాలయ సిబ్బంది మధ్యాహ్నం సమయంలో తరచుగా సచివాలయం తాళాలు వేస్తున్నారని, పలు అవసరాల నిమిత్తం సచివాలయంకు వచ్చే ప్రజలు అసౌకర్యంగా వెను తిరిగి వెళుతున్నారన్నారు.

సర్దార్ భగత్ సింగ్, గుర్రం జాషువా జయంతి

విశాలాంధ్ర-కనిగిరి : దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారిని వ్యతిరేకించి నూనూగు మీసాల వయసులో ఉరికంబాన్ని ముద్దాడిన యువకిశోరం సర్దార్ భగత్ సింగ్ 117వ జయంతి, నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా 128వ జయంతి వేడుకలు గురువారం కనిగిరి దర్శి చెంచయ్య భవనంలో యువజన విద్యార్థి సంఘాలు, దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు మాట్లాడుతూ సర్దార్ భగత్ సింగ్ దేశానికి స్వాతంత్రం కోసం పోరాడిన విప్లవ కిశోరం నేటి విద్యార్థి యువతకు ఆదర్శం కావాలని అదేవిధంగా కవిత్వం ద్వారా సమాజం మార్పు కోసం దళితులను చైతన్య పరచడం కోసం తన కలం ద్వారా సమాజానికి అంటరానితనం అస్పృశ్యత నివారణ చాటి చెప్పిన నవ నవయుగ కవి చక్రవర్తి విశ్వనరుడు గుర్రం జాషువా నేటి సమాజం మరవకూడదని అన్నారు. చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళు లర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్, అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు పుట్టా సుబ్బారావు, ఏఐఎస్ఎఫ్ నాయకులు సురేష్, ఇఫ్రాస్, రమణమ్మ, అంజమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

నవయుగ కవిచక్రవర్తి గుర్రం జాషువా

విశాలాంధ్ర-ఒంగోలు : నవయుగ కవి చక్రవర్తి, కవి కోకిల, విశ్వనరుడు, పద్మభూషణ్ గుర్రం జాషువా 128వ జయంతి, జాతీయోద్యమ విప్లవ వీరుడు, చరిత్ర నొసటిపై చెరగని నెత్తుటి తిలకం షహీద్ భగత్ సింగ్ 116వ జయంతుల కార్యక్రమం ప్రజాసంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీసు ఎదురు వున్న మంచి పుస్తకం షాపు వద్ద ఘనంగా జరిగింది. ముందుగా జాషువా, భగత్ సింగ్ చిత్రపటాలకు వివిధ ప్రజాసంఘాల నాయకులు పూలతో ఘనంగా నివాళు లర్పించారు. ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు మాట్లాడుతూ భావ వాదంలో కొట్టుకు పోతున్న కవిత్వాన్ని గుర్రం జాషువా శ్రామిక ప్రజల పక్షం చేశారని, ఈ దేశంలో దళితులకు జరుగుతున్న అన్యాయాన్ని గబ్బిలం కావ్యం ద్వారా లోకానికి చాటారని తెలిపారు. అదేవిధంగా స్వాతంత్ర్య పోరాటంలో ఉరికొయ్యకు వేలాడదీయబడిన షహీద్ భగత్ సింగ్ మనిషిని మనిషి దోచుకోవటం పోవాలని పోరాడాడని తెలిపారు. తదుపరి సామాజిక రచయిత రెబ్బవరపు ఉదయ్ రచించిన సామాజిక సాహిత్య సమరం పుస్తకాన్ని ప్రజాసంఘాల నాయకులు ఆవిష్క రించారు. జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు, సీనియర్ కమ్యూనిస్టు నాయకులు కొంగర నరసింహం, సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు తోరటి ఆనంద్, కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా నాయకులు ఎం జార్జి, సిపిఐ నాయకులు పివిఆర్ చౌదరి, విశ్వ మానవ సంక్షేమ సంఘం అధ్యక్షులు పెసల మస్తాన్రావు, ఐఎల్పి అధ్యక్షులు దాసరి సుందరం, ప్రముఖ రచయిత కవయిత్రి సూర్య కుమారి ఏపీటీఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు పివి సుబ్బారావు, ఎస్.టి.యు రాష్ట్ర నాయకులు సి.హెచ్. ఆదినారాయణ, సీనియర్ కమ్యూనిస్టు నాయకులు ఎల్ వెంకటేశ్వర్లు, సామాజిక రచయిత రెబ్బవరపు ఉదయ్, కార్మిక నాయకులు వి.శివరావు,ప్రజాస్వామికవాది ఆవుల సుబ్రహ్మణ్యం, ఓ.పి.డి.ఆర్ జిల్లా అధ్యక్షులు గాలి సంగీత రావు, నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు యలమంద, పౌర హక్కుల సంఘం నాయకురాలు ఎన్ క్రాంతి, విశ్వం మానవ సంక్షేమ సంఘం నాయకులు జనార్ధన్, అరుణోదయ నాయకులు సామేలు, కవి రచయిత మొగిలి దేవప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

అక్టోబర్ 2 నుంచి జీ తెలుగులో సీతే రాముడి కట్నం

విశాలాంధ్ర - ఒంగోలు : అక్టోబర్ 2వ తేదీ నుంచి జీ తెలుగు చానల్‌లో సీతే రాముడి కట్నం అనే నూతన ధారావాహిక ప్రారంభించనున్నట్టు ఆ ఛానల్ ప్రతినిధి వెల్లడించారు. నిరాడంబరత, నిజాయితీగా జీవించే సీత అనే సాధారణ అమ్మాయి చుట్టూ ఈ సీరియల్ కథ తిరుగుతుందన్నారు. సీత ఫ్యాషన్ పై అభిరుచి కలిగి, మంచి నైపుణ్యంగల టైలర్‌గా పనిచేస్తుందన్నారు. నిజాయితీపరుడైన రామ్ పోలీస్ కావాలని కలలు కంటూ తన తల్లి ఆదేశం మేరకు తమ కుటుంబపరమైన వ్యాపారాన్ని చూసు కుంటూ ఉంటాడన్నారు. మహాలక్ష్మికి (రామ్ తల్లి) అందానికే ప్రాధాన్యతిస్తూ, అందమైన అమ్మాయిని ఇచ్చి కొడుక్కి పెళ్లి చేయాలని ఆశపడుతుందన్నారు. అందంగా లేని దేన్నైనా ద్వేషించే మహాలక్ష్మి తనకు ఎ నచ్చని సీతను కోడలుగా పొందుతుందన్నారు. సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 12:30 కు ప్రసారం కానందన్నారు. సీరియల్లో సీతగా వైష్ణవి, రామ్‌గా సమీర్ నటిస్తున్నారని, మహాలక్ష్మిగా మంజుల పరిటాల నటించగా, సీత తండ్రి శివకృష్ణ పాత్రలో ప్రముఖ నటుడు ఇంటూరి వాసు కనిపించనున్నారని, సీతే రాముడి కట్నం సీరియల్ ప్రారంభంతో మిగతా సీరియల్స్ ప్రసార సమయాల్లో స్వల్ప మార్పులు ఉంటాయని చెప్పారు.

దళిత మంత్రుల ఇలాకాలో జాషువ జయంతి ఎక్కడ..?

దళిత నేత నీలం నాగేంద్ర ధ్వజం

విశాలాంధ్ర-ఒంగోలు : దళిత మంత్రులైన ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జునల ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రకాశం జిల్లాలో జగన్ ప్రభుత్వం ఆదేశించిన మహా కవి గుర్రం జాషువా 128 వ జయంతి ఉత్సవాలు అధికారకంగా నిర్వహించక పోవటం అధికార వివక్ష అని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ధ్వజ మెత్తారు గురువారం తన కార్యాలయంలో జరిగిన గుర్రం జాషువా 128వ జయంతి కార్యక్రమం లో నీలం నాగేంద్ర మాట్లాడుతూ మున్సి పల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ఆదేశాల మేరకు ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రజత్ భార్గవ మహా కవి గుర్రం జాషువా జయంతి ఉత్సవాలు 28 వ తేదీన జరపాలని అన్ని జూల్లా కలెక్టర్ల కు ఆదేశాలు ఇచ్చారన్నారు.కానీ గుర్రం జాషువా జయంతి ఉత్సవాలు నిర్వహించాలని ఆదేశాలు ఇప్పించిన మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ సొంత జిల్లా అయిన ప్రకాశం జిల్లాలో గుర్రం జాషువా జయంతి ఉత్సవాలు అధికారకంగా నిర్వహించక పోవడం అధికారుల అలసత్వానికి వివక్ష కు నిదర్శనం అన్నారు. మహా కవి గుర్రం జాషువా జయంతి ఉత్సవాలు గతంలో ప్రభుత్వ ఆదేశాలు లేనపుడు కూడా ప్రకాశం జిల్లా లో కలెక్టర్ అధ్యక్షతన అధికారకంగా జరిగేవి. సుఖవి జీవించు ప్రజల నాలుక యందు అన్నట్లు జగన్ ప్రభుత్వం అధికారకంగా నిర్వహించకపోయినా జాషువా దళిత సాహిత్య ఈశ్వనరుడని దళిత నేత నీలం నాగేంద్ర రావు అన్నారు. ఈ కార్యక్రమం లో మాల మహానాడు నాయుకులు దార అంజయ్య, యానాది సంఘ నాయుకులు ఆదినారాయణ, మాదిగ సంక్షేమ సేన నాయుకులు గర్నెపూడి యోహాను తదితరులు పాల్గొని జాషువా చిత్ర పటానికి నివాళర్పించారు.

ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్‌లో ప్రత్యేక ప్యాకేజీలు

విశాలాంధ్ర -ఒంగోలు : వరల్డ్ హార్ట్ డే ని పురస్కరించుకొని ఈనెల 29వ తేదీ నుండి అక్టోబర్ 29వ తేదీ వరకు జిల్లాలోని డాక్టర్లతో పాటుగా, సామాన్య ప్రజలకు కూడా సమగ్ర గుండె సంరక్షణకు సంబంధించిన టెస్టులను ప్రత్యేక ప్యాకేజీల ద్వారా అతి తక్కువ ధరలకు సేవలు అందుబాటులో ఉంచుతున్నట్లు ఆస్టర్ రమేష్ హాస్పిటల్ మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. స్థానిక హాస్పిటల్ ఆవరణంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. డాక్టర్ వంశీకృష్ణ మాట్లా డుతూ గుండె జబ్బుల వైద్యంలో శాస్త్రీయ పరంగా, సాంకేతికంగా ప్రపంచవ్యాప్తంగా విప్లవాత్మక మార్పులు వచ్చాయని తెలిపారు. ప్రచారమాధ్యమాలలో చూస్తున్న ఆకస్మిక మరణాలను 80 శాతం వరకు నివారించవచ్చని పేర్కొన్నారు. ఆస్టర్ రమేష్ హాస్పటల్ అందిస్తున్న సేవలలో ఒకటైన సిటీ యాంజియోగ్రామ్, కాల్షియం స్కోర్ పరీక్షల ద్వారా గుండెకు సంబంధించిన రక్తనాళాలలో పేరుకుపోయిన కొలెస్ట్రాల్ గడ్డలను ముందే తెలుసుకొని ఆకస్మిక గుండెపోటు మరణాలను నివారించడమే కాకుండా జన్యుపరంగా వచ్చే గుండె సమస్యలను కూడా ముందుగానే గుర్తించి తగిన వైద్య సేవలు పొందవచ్చు అన్నారు. హాస్పిటల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సెంథిల్ కుమార్ మాట్లాడుతూ వరల్డ్ హార్ట్ డే పురస్కరించుకొని హాస్పిటల్లో రూ. 8200 విలువైన కార్డియాక్ హెల్త్ ప్యాకేజీని కేవలం రూ. 2500కే అందిస్తున్నామన్నారు. అలాగే రూ.18 వేల విలువచేసే కరోనరీ యాంజియోగ్రామ్ ప్యాకేజీని కేవలం రూ.9000కే అందిస్తున్నామన్నారు. అంతేకాకుండా రూ. 13వేల విలువచేసే సిటీ కరోనరి యాంజియోగ్రామ్ ప్యాకేజీలు ను కేవలం రూ. ఏడు వేలకే అందిస్తున్నామన్నారు. ఈ ప్యాకేజీలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హాస్పిటల్ సి ఓ ఓ డాక్టర్ హరికుమార్ రెడ్డి మాట్లాడుతూ ఐఎంఏ ప్రకాశం జిల్లా సమితి కోరిక మేరకు జిల్లాలోని వైద్యులకు, వారి కుటుంబ సభ్యులకు కూడా ఈ ప్యాకేజీలను తక్కువ ధరలకే అందిస్తున్నామని పేర్కొన్నారు. వైద్యం చేసే డాక్టర్లు ఆరోగ్యంగా ఉంటే, జిల్లా ప్రజలు కూడా ఆరోగ్యంగా ఉంటారని ఉద్దేశంతో ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. సామాన్య ప్రజలు కూడా ఈ ప్యాకేజీ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐఎంఏ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డాక్టర్ మణి బాబు, డాక్టర్ రంగనాథ్ మాట్లాడుతూ డాక్టర్లు నిరంతరం ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ తమ ఆరోగ్యానికి సమయం వెచ్చించలేకపోతున్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని గుర్తించి డాక్టర్ల ఆరోగ్య సంరక్షణ అర్థం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఒంగోలు విభాగం అతి తక్కువ ఖర్చులతో సిటీ కరునరి యాంజియోగ్రామ్ ను ప్రత్యేకంగా ప్యాకేజీ రూపంలో డాక్టర్ల, వారి కుటుంబ సభ్యులకు అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్లు గుండె సంరక్షణ ప్యాకేజీలకు సంబంధించి పోస్టర్లను ఆవిష్కరించారు.

కొత్తపాలెం గణేశుని నిమజ్జనోత్సవంలో మద్దిశెట్టి

విశాలాంధ్ర-తాళ్లూరు : దర్శి శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరులు తాళ్లూరు మండల వైసీపీ ఇన్చార్జ్ మద్దిశెట్టి రవీంద్ర గురువారం మండల కేంద్రమైన తాళ్లూరు పంచాయతీ పరిధిలోని కొత్తపాలెం గ్రామంలో జడ్. పిటిసి మారం వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ నిమజ్జనోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విఘ్నేశ్వరునికి టెంకాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విఘ్నేశ్వరుని నిమజ్జన ఊరేగింపులో ట్రాక్టర్ నడిపి నిమజ్జోత్సవాలు ప్రారంభించి యువతలో జోష్ నింపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, మండల వైసీపీ కన్వీనర్ తూము వెంకట సుబ్బారెడ్డి, రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ అంజలి ప్రసాద్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు కరీముల్లా, సొసైటీ అధ్యక్షులు యాడిక యల్లమందారెడ్డి, తాళ్లూరు సర్పంచ్ మేకల చార్లెస్ సర్జన్, బెల్లంకొండ వారి పాలెం సర్పంచ్ పి సుమలత శ్రీకాంత్ రెడ్డి ,మల్కాపురం సర్పంచ్ ఎస్కే కాలే షావలి, వైసిపి నాయకులు దేవదాసం ,గ్రామ వైసిపి నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు నిమజ్జనోత్సవంలో పాల్గొన్నారు.

ఎం.ఎస్.స్వామినాథన్ సేవలు వెలకట్టలేనివి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త, ప్రణాళికా సంఘం మాజీ సభ్యుడు, వ్యవసాయ సంక్షోభం నివారణకు అనేక సూచనలు చేసిన ప్రముఖ మేధావి ఎంఎస్ స్వామినాథన్ మరణం పట్ల అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. ఎం.ఎస్. స్వామినాథన్ మరణం వ్యవసాయానికి తీరనిలోటు అని, ఆయన వ్యవసాయాభివృద్ధికి యిచ్చిన సూచనలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన సేవలను కొనియాడారు. పద్మశ్రీ తదితర అనేక బిరుదులు పొందిన డాక్టర్ స్వామినాథనక్కు "అఖిల భారత రైతుకూలీ సంఘం తీవ్ర సంతాపాన్ని ఆయనకు జోహార్లు అర్పిస్తోంది. ఆయన కుటుంబానికి సామభూతిని తెలియజేస్తున్నది.

రీ సర్వే...రాళ్లు ఏర్పాటు

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని మల్కాపురం గ్రామములో గురువారం భూముల రీ సర్వే కు సంబంధించిన సర్వే రాళ్లను ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ ఎస్కే కాలేశావలి ఆధ్వర్యంలో సర్వే అధికారులు భూముల రీ సర్వేకు సంబంధించి నెంబర్ రాళ్ళను ఏర్పాటు చేశారు. రీ సర్వే వల్ల భూములకు సంబంధించిన గత సమస్యలు ఉత్పన్నం కాకుండా సమస్యలు పరిష్కారం అవ్వడానికి ఉపయోగపడతాయని గ్రామ సర్పంచ్ ఎస్కే కాలేషావలి అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వే అధికారులు, సచివాలయ ఉద్యోగులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-టంగుటూరు : మండల కేంద్రమైన టంగుటూరులోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం 3 గంటలకు సర్వసభ్య సమావేశం ఎంపీపీ పటాపంచల కోటేశ్వరమ్మ అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో రత్నజ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి టంగుటూరు మండలంలోని 18 పంచాయతీ అధికారులు, మండల స్థాయి అధికారులు, వార్డు సభ్యులు ఖచ్చితమైన సమాచారంతో రావాలని ఎంపీడీవో రత్నజ్యోతి తెలిపారు.

నేను సైతం బాబు కోసం

విశాలాంధ్ర-వెలిగండ్ల : నేను సైతం మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు జైలు నుండి విడుదల కావాలని సంతకలన చేకరణ చేస్తున్నట్లు మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని తెలుగుదేశం కార్యాలయంలో నేను సైతం చంద్రబాబు కోసం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా వెలిగండ్లలో టిడిపి కార్యాలయం నందు సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం క్లస్టర్ ఇంచార్జ్ దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, యద్దనపూడి సాల్మన్ రాజ్, క్లస్టర్ ఇంచార్జ్ కారంపూడి వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, చందా బాలకాశిరెడ్డి, పలువురు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

ప్రజలను సుభిక్షంగా కాపాడాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలకు ఎల్లవేళలా మెండుగా ఉండి సుభిక్షంగా కాపాడాలని మాజీ సర్పంచ్ చింతా శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ బిజ్జం జ్యోతి కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని పసుపు గళ్ళు గ్రామంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన గణనాథుడికి 11 రోజులు పాటు భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. గురువారం వినాయక విగ్రహం ఊరేగింపు కార్యక్రమం వైభవంగా సాగింది. జై గణేష జై జై గణేష నినాదాలతో యువతీ యువకులు ఉత్సాహంగా ఉల్లాసంగా రంగురంగుల గులాములు చల్లుకుంటూ బాణాసంచా కాలుస్తూ డప్పు మేళ తాళాల వాయిద్యాల మధ్య డీజే మైకు సౌండ్ సిస్టం స్పీకర్లతో డాన్సులు వేస్తూ సందడి చేశారు.

గుర్రం జాషువాకి నివాళి

విశాలాంధ్ర-వెలిగండ్ల : నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా జయంతి సందర్భంగ కందుకూరులో నిర్వహించిన జాషువా జయంతి కార్యక్రమంలో శ్రేష్ఠ ఫౌండేషన్ అధ్యక్షులు తగరం ఇమ్మానియేల్ పాల్గొని నివాళులర్పించారు. నవ నవయుగ కవి చక్రవర్తి విశ్వనరుడు గుర్రం జాషువా నేటి సమాజం మరవ కూడదని అన్నారు.